చింతలమానేపల్లి: బాబాసాగర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ నాయకులు

చింతలమానేపల్లి: లంబాడిహెట్టిలో ప్రచారం చేస్తున్న నాయకులు

అభివృద్ధిని చూసే పార్టీలో చేరికలు

- సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప
- భారీగా బీఆర్ఎస్‌లో చేరికలు

కౌటాల, నవంబర్ 13: ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో మండలంలోని పార్డీ గ్రామానికి చెందిన 30 మంది బీఆర్ఎస్‌లో చేరారు. గ్రామంలోని బీజేపీ, బీఎస్పీ పార్టీలకు చెందిన వారు ఎమ్మెల్యే కోనప్ప సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే కోనప్ప కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ,సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, ఎమ్మెల్యే కోనప్ప చేస్తున్న సేవలను చూసి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు ఎమ్మెల్యే కోనప్పకే ఉంటుందని వారు తెలిపారు. వారి వెంట ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు..

• బీఎస్పీని వీడి బీఆర్ఎస్‌లో చేరిక

చింతలమానేపల్లి, నవంబర్ 13 : మండలంలోని బాబాసాగర్ గ్రామంలో బీఎస్పీకి చెందిన పలువురు నాయకులు ఆదివారం మండల కోఆప్షన్ సభ్యులు నాజీమ్ హుస్సేన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే కోనప్ప నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అద్భుతమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాస్కర్, జాడి ఆకాస్, దిలీప్, కొబ్రగడే వెంకటేశ్, ముడి మడుగుల పెంటు, కొబ్రగడే గోపిదాస్, రాంటెంకి అనిల్, దుర్గం గురుదాస్ పాల్గొన్నారు.

• బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

చింతలమానేపల్లి, నవంబర్ 13: మండలంలోని ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లంబాడిహెట్టి, దిందా గ్రామాల్లో నాయకులు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గ్రామస్థులకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి కోనప్పను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ధన్‌రాజ్, సర్పంచ్ నీలాబాయి, హరిలాల్, శ్యామ్‌లాల్, రాములు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్: ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్‌కు కేక్ తినిపిస్తున్న జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు

ఎంపీపీ పుట్టిన రోజు వేడుకలు

ఆసిఫాబాద్, నవంబర్13: ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలను తన నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావుతో కలసి కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు రగ్గులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బీమేశ్, శ్రీనివాస్, నాయకులు ముషీర్, పెంటయ్య, సురేశ్, శంకర్, కిష్టయ్య, అంజన్న, చందు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పురుగు మందు తాగి ఒకరి ఆత్మహత్య

కౌటాల, నవంబర్ 13 : మండలంలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన టాకిరె విజయ్ (45) కడుపు నొప్పి భరించలేక పురుగు మందు తాగి సోమవారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ మధూకర్ తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం.. విజయ్ కడుపు నొప్పితో గత కొంతకాలంగా బాధ పడుతున్నాడు. ఎన్ని మందులు వాడినా తగ్గడం లేదు. ఈ బాధ భరించలేకనే సోమవారం ఉదయం ఇంట్లో ఉన్న గుర్తు తెలియని పురుగు మందు తాగాడు. దీంతో వెంటనే కుటుంబసభ్యులు విజయ్‌ను చికిత్స కోసం కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. దవాఖానకు వెళ్తుండగా మార్గమధ్యలోనే విజయ్ మృతిచెందాడు. మృతుడి కుమారుడు అంజన్న ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రెండు బైక్‌లు ఢీ: ఒకరి మృతి

- పలువురికి గాయాలు
- క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన ఎస్ఐ విక్రమ్

బెజ్జూర్, నవంబర్ 13 : మండలంలోని అర్కగూడ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల కేంద్రానికి చెందిన కావుడె మద్దయ్య అలియాస్ బుజంగరావు (49) మృతి చెందినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం.. ఆదివారం మండల కేంద్రానికి చెందిన ఆవుడె మద్దయ్య తన భార్య గంగుబాయితో కలిసి చింతలమానెపల్లి మండలంలోని రుద్రాపూర్‌కు బైకుపై వెళ్తున్నాడు. చింతలమానెపల్లి మండలంలోని కర్జెల్లి గ్రామానికి చెందిన చౌదరి రవి, తన భార్య శ్రీలత, కూతురు మాన్వితతో కలిసి ముగ్గురు బైకుపై వేమన్‌పల్లికి వెళ్తున్నారు. అర్కగూడ సమీపంలో వీరిద్దరి బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో మద్దయ్య, రవికి తీవ్ర గాయాలు కాగా గంగుబాయికి, శ్రీలత కు స్వల్ప గాయాలయ్యాయి. రవి కూతురు ఐదేళ్ల పాప మాన్వితకు చేయి విరిగింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ విక్రమ్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకోగా అప్పటికే అర్కగూడ, చట్టు ప్రక్కల గ్రామస్తులు సహాయక చర్యలు చేపట్టారు. గాయాలతో పడి ఉన్న మద్దయ్య, రవిని ఎస్ఐ 108 అంబులెన్స్‌లో కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలైన శ్రీలత, గంగాబాయితో పాటు మాన్వితను పోలీసు జీపులో మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి తరలించారు. మద్దయ్య ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. కాగా రవికి కాగజ్‌నగర్‌లోని ప్రవైటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మృతుడి కుటుంబసభ్యులకు రూ.10 వేల నగదును అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

• మృతుడి కుటంబానికి ఆర్థికసాయం

బెజ్జూర్, నవంబర్ 13 : మండల కేంద్రానికి చెందిన కావుడె మద్దయ్య ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో సోమవారం ఎమ్మెల్యే కోనప్ప ఆదేశాలతో బీఆర్ఎస్ నాయకులు అతని కుటుంబసభ్యులను కలిసి పరామర్శించారు. పేద కుటుంబం కావడంతో కుటుంబసభ్యులకు పదివేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కోనేరు నాగేశ్వర్‌రావు, మాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొట్రంగి రామకృష్ణ, నాయకులు నాహెర్ అలీ, సతీశ్ కుమార్, నరేందర్‌గౌడ్, జాహిద్ హుస్సేన్, కావుడె సురేశ్, శ్రీనివాస్, శౌఖత్ పాల్గొన్నారు.

గూడెం అంతర్రాష్ట్ర వంతెన వద్ద చెక్ పోస్టును పరిశీలిస్తున్న జిల్లా ఎలక్షన్ పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ డీకే చౌదరి (ఐపీఎస్)

అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు పరిశీలన

చింతలమానేపల్లి, నవంబర్ 13: మండలంలోని గూడెం అంతర్రాష్ట్ర వంతెన వద్ద పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును ఆదివారం కుమ్రం భీం జిల్లా ఎలక్షన్ పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ డీకే చౌదరి (ఐపీఎస్) సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వివరాలను అడిగి తెలుసుకుని వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం పోలీసు అధికారులకు, చెక్‌పోస్టు సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో సరిహద్దు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, కౌటాల సీఐ సాధిక్ పాషా, ఎస్ఐ వెంకటేశ్, కేంద్ర బలగాలు, సిబ్బంది ఉన్నారు.

ఐదు నామినేషన్ల తిరస్కరణ

సిర్పూర్(టీ), నవంబర్ 13 : సిర్పూర్(టీ) అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి దాఖలైన నామినేషన్ల పరిశీలన ప్రక్రియలో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని రిటర్నింగ్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి దీపక్ తివారీ దాఖలైన నామినేషన్లను పరిశీలించి సరైన పత్రాలు లేని పలు నామినేషన్లను తిరస్కరించారు. సిర్పూర్(టీ) అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి మొత్తం 31 నామినేషన్లు ధాఖలు కాగా, ఐదు నామినేషన్లను తిరస్కరించినట్లు పేర్కొన్నారు. సిర్పూర్(టీ) అసెంబ్లీ స్థానానికి బిఆర్ఎస్ తరపున నామినేషన్ దాఖలు చేసిన కోనేరు కృష్ణ, అలైన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్ పార్టీ అభ్యర్థి దాసరి వెంకటేశ్, అబాద్ పార్టీ అభ్యర్థి నందిపేట్ విలాస్, ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు చేసిన కాసనగట్టు సంతోశ్, సబ్బాని ముక్తేశ్‌ల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఇదిలా ఉండగా మండలకేంద్రంలోని రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను జిల్లా ఎన్నికల అబ్జర్వర్ రాహుల్ రంజన్ పరిశీలించారు.

కాళోజీ వర్ధంతి

కౌటాల, నవంబర్ 13ః మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రజా కవి కాళోజీ నారాయణరావు వర్ధంతిని కళాశాల ప్రిన్సిపాల్ ఇందారపు బాలకిషన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళుల ర్పిచారు. అనంతరం ఆయన కాళోజీ యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

కాగజ్‌నగర్, నవంబర్ 13: కాగజ్‌నగర్ మండలంలోన బోడేపల్లి గ్రామంలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ మంగమ్మ సోమవారం తెలిపారు. జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతికిరణ్ ఆదేశాలతో బోడేపల్లిలో నాటుసారా తయారికి ఉపయోగించే 40 కిలోల బెల్లం, 20 కిలోల పటిక స్వాధీనం చేసుకొని తుకారాంపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అందెవెల్లి గ్రామంలో భీమయ్య కిరాణ షాపులో తనిఖీ చేయగా 17 ఓసీ క్వాటర్స్ సాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ స్వాతి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

కౌటాల, నవంబర్ 13: మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ సమక్షంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నస్రుల్ల ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

చీకటిని పారదోలి వెలుగును నింపే పర్వదినం.. అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దీపావళి సంబురాలను జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఆదివారం సంతోషంగా జరుపుకున్నారు. దీపావళిని పురస్కరించుకొని ఇంటింటా కేదారేశ్వర వ్రతం,లక్ష్మీదేవి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే ఆలయాలతోపాటు ఇండ్లలో విద్యుత్ దీపాలతో అలకరించడంతో కాలనీలన్నీ వెలుగులతో జిగేలుమన్నాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా పటాకులు కాల్చి సంతోషంగా గడిపారు.

– ఆసిఫాబాద్/వాంకిడి/రెబ్బెన/ కెరమెరి/తిర్యాణి/దహెగాం/కౌటాల, నవంబర్13

ఆసిఫాబాద్: లక్ష్మీదేవి పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు

దహెగాం: కస్తూర్బా పాఠశాలలో దీపాలు వెలిగిస్తున్న విద్యార్థినులు